వనం..మనం.. మనఊరి కోసం

RNI/APTEL/26/A3829



ప్రభ మనం

TELUGU DAILY తెలుగు డైలీ

Gmail: prabhamanam@gmail.com

విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి
వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభ మనం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
ఆర్సీ ఇంచార్జీలు,సిసి ఇంచార్జీలు మరియు మండల
విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 114 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | సోమవారం 14-09-2026

## సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?



★సమ్మక్క సాగర్ నీళ్లను ఏపీకి ధారాదత్తం చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధపడిందన్న హరీశ్

★దీనిపై రేవంత్ నోరు విప్పాలని డిమాండ్

★తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని మండిపాటు

కర్ణాటకలో జరిగిన ముగ్గురు ముఖ్యమంత్రుల భేటీ అనంతరం సమ్మక్క-సారక్క (సమ్మక్క సాగర్)- మిగతా 2 లో

## తెలంగాణ ధనిక రాష్ట్రం

# అది రోశయ్య చలవే

▶▶తెలంగాణ మిగులు బడ్జెట్‌కు రోశయ్య ముందుచూపే కారణమన్న రేవంత్ రెడ్డి

▶▶రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని వెల్లడి

▶▶తన ఎదుగుదలకు రోశయ్య సలహా ఇచ్చారని గుర్తుచేసుకున్న సీఎం

▶▶హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహ ఏర్పాటును సమర్థించిన రేవంత్


▶▶ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వ సాయం




తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు రూ.16,000 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఆవిర్భవించిందంటే, ఆ ఘనత పూర్తిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రోశయ్య ముందుచూపు వల్లే 2014 జూన్ 2న తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడిందని స్పష్టం చేశారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన రోశయ్యకు కాంగ్రెస్ పార్టీ సముచిత గౌరవం ఇచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చెన్నారెడ్డి, విజయభాస్కర రెడ్డి, వై.ఎస్. రాజశేఖర రెడ్డి వంటి ముఖ్యమంత్రులు రాష్ట్ర ఖజానా బాధ్యతలను ఆర్యవైశ్యులకే అప్పగించారని తెలిపారు. రోశయ్య అత్యధిక కాలం ఆర్థిక మంత్రిగా పనిచేసి, 16 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఘనతను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రోశయ్యతో తనకున్న అనుబంధాన్ని రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. తాను శాసనమండలిలో దూకుడుగా మాట్లాడినప్పుడు, రోశయ్య తనను పక్కకు పిలిచి కోపాన్ని తగ్గించుకుని అనుభవంతో ముందుకు వెళ్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటావని సలహా ఇచ్చారని వెల్లడించారు. రోశయ్య ఎప్పుడూ కఠినంగా విమర్శించలేదని, తన చతురత, వాగ్ధాటితోనే పదునైన వ్యాఖ్యలు చేసేవారని అన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం ఏర్పాటును కొందరు విమర్శించారని, కానీ నాలుగు దశాబ్దాల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి, కష్టసుఖాల్లో ఇక్కడే ఉంటానని చెప్పిన ఆయన మాటకు గౌరవమిచ్చి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వివరించారు. ఆర్యవైశ్యులు సౌమ్యులని,

## హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు

- ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయన్న ట్రంప్
- అమెరికాతో చర్చలు జరగడం లేదంటూ ఇరాన్ ఖండన
- ఒమన్‌తో మాత్రమే సంప్రదింపులు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ
- ట్రూత్ సోషల్‌లో ఇరాన్‌పై ట్రంప్ విమర్శలు
- హార్ముజ్ జలసంధి భవిష్యత్తుపై కొనసాగుతున్న అనిశ్చితి



హార్ముజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే ఇరాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఈ అంశంపై ఇరాన్‌తో చర్చలు సాగుతున్నాయని తెలిపారు. అయితే ఇరాన్ మాత్రం అమెరికాతో ఎలాంటి చర్చలు జరగడం లేదని స్పష్టం- మిగతా 2 లో

## రెండేళ్ల తర్వాత తొలిసారి మీడియా ముందుకు షేక్ హసీనా!

- నేడు తొలిసారి మీడియా ముందుకు రానున్న షేక్ హసీనా
- భారత్‌లో ఆశ్రయం పొంది నేటికి సరిగ్గా రెండేళ్లు
- ఢిల్లీ నుంచి వర్చువల్ పద్ధతిలో ప్రసంగం
- ఈ సమావేశంతో తమకు సంబంధం లేదన్న భారత ప్రభుత్వం
- బంగ్లాదేశ్ ఆరా తీయడంతో స్పష్టతనిచ్చిన విదేశాంగ శాఖ



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సుదీర్ఘ విరామం తర్వాత తొలిసారిగా మీడియా ముందుకు రానున్నారు. స్వదేశంలో అధికారం కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమె, బుధవారం ఢిల్లీ నుంచి వర్చువల్ - మిగతా 2 లో

# మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

▶▶ప్రధాని వీడియో తొలగింపుపై జుకర్‌బర్గ్‌కు 3 రోజుల గడువు

▶▶క్షమాపణ చెప్పి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కమిటీ సూచన

▶▶లేకపోతే సేఫ్ హార్బర్ రక్షణపై చర్యలుంటాయని హెచ్చరిక

▶▶సాంకేతిక లోపమే కారణమని మెటా వివరణ

▶▶మెటా వివరణపై ఐటీ శాఖ అసంతృప్తి.

▶▶చిన్నారుల అసభ్యకర కంటెంట్‌పై సోషల్ మీడియా సంస్థలకు మరో హెచ్చరిక




భారత ప్రధాని నరేంద్ర మోదీ వీడియోను ఫేస్‌బుక్‌లో కొద్దిసేపు తొలగించిన ఘటనపై మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్‌కు కేంద్ర ప్రభుత్వం మూడు రోజుల గడువు విధించినట్లు సమాచారం.


## పాక్ వేడుకున్నా వెంటనే ఒప్పుకోలేదు



- ఆపరేషన్ సిందూర్‌పై సీడీఎస్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు
- ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థానే కాల్పుల విరమణ కోరినట్లు సీడీఎస్ వెల్లడి
- వారి విన్నపాన్ని వెంటనే అంగీకరించలేదన్న జనరల్ అనిల్ చౌహాన్
- భారత్ ప్రణాళికలో ఉన్న దాడులన్నీ పూర్తైన తర్వాతే స్పందించినట్లు వెల్లడి
- పాక్ సైనిక స్థావరాలు భారత పరిధిలో ఉన్నాయని తెలియజేయడమే లక్ష్యమని వివరణ

ఆపరేషన్ సిందూర్ సమయంలో కాల్పుల విరమణ కోసం పాకిస్థాన్ కోరినా, వెంటనే అంగీకరించలేదని- మిగతా 2 లో

## ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ.. రేపే తొలి పూజ



- ఖైరతాబాద్‌లో కొలువుదీరిన 69 అడుగుల మహాగణపతి
- పంచముఖ సంకటహర రూపంలో దర్శనమిస్తున్న గణనాథుడు
- మట్టితో పర్యావరణ హితంగా విగ్రహం నిర్మాణం
- సోమవారం గవర్నర్ చేతుల మీదుగా తొలి పూజ
- ఆదివారం నుంచే దర్శనానికి పోటెత్తిన భక్తజనం

భాగ్యనగరంలో వినాయక చవితి ఉత్సవాల- మిగతా 2 లో

## వైఫల్యాలకు భయపడొద్దు కఠిన మార్గాన్నే ఎంచుకోండి

అమృత వర్సిటీ స్నాతకోత్సవంలో నారా లోకేశ్



- గౌరవ అతిథిగా మంత్రి నారా లోకేశ్... విద్యార్థులకు దిశానిర్దేశం
- భవిష్యత్ అవకాశాల కోసం ఏపీ విద్యారంగంలో సమూల మార్పులు
- యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని మంత్రి లోకేష్ ఆకాంక్ష
- వైఫల్యాలకు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి
- యువత కలల సాకారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ

ప్రపంచం గతంలో ఎన్నడూ లేనంత వేగంగా మారుతోందని, కృత్రిమ మేధస్సు - మిగతా 2 లో

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్ సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

▶▶విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష

▶▶రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం

▶▶ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు

▶▶మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి

▶▶ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి




ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అత్యంత కీలకమైన విశాఖ ఎకనామిక్ రీజియన్ (ఎజు=) అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ బృహత్ ప్రాజెక్టు ద్వారా

## రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు



- దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్
- కూటమి పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తీవ్ర ఆరోపణలు
- పొగాకుకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- వైసీపీ హయాంలో ఉన్న సున్నావడ్డీ, రైతు భరోసా పథకాలు రద్దు చేశారని విమర్శ
- ప్రభుత్వం సిండికేట్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తోందని జగన్ ధ్వజం

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి - మిగతా 2 లో

ప్రభ మనం TELUGU DAILY
RNI/APTEL/26/A3829
Gmail: prabhamanam@gmail.com
సోమవారం 14-09-2026

# రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్ సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

మొదటిపేజీ తరువాయి - సుమారు రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ సమీక్షా సమావేశంలో వీఈఆర్ ప్రాజెక్టు ఆర్థిక స్వరూపాన్ని, కార్యాచరణను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొత్తం పెట్టుబడులలో భాగంగా ప్రభుత్వం రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.4 లక్షల కోట్ల వరకు సమకూర్చాలని, మిగిలిన రూ.5.30 లక్షల కోట్లను ప్రైవేట్ రంగం నుంచి రాబట్టేలా పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని లక్ష్యంగా నిర్దేశించారు. 'బేసిటీ' ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా చేసుకుని విశాఖ రీజియన్ అభివృద్ధిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం తెలిపారు. వీఈఆర్ పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని సూక్ష్మ స్థాయి ప్రణాళికతో సమగ్రాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి ప్రణాళిక మూలపేట పోర్టు నుంచి రాజమండ్రిలోని అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు విస్తరించి ఉండాలని ఆయన సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ వంటి కీలక రంగాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు. వివిధ ప్రాజెక్టులను పరస్పరం అనుసంధానించడం ద్వారానే విశాఖ ఎకనామిక్ రీజియన్ వేగంగా ప్రగతి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నిధుల కన్వర్జెన్స్ పద్ధతిని అనుసరించాలని, అవసరమైన చోట వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (ఎ+ఖీ) స్కీంను కూడా అమలు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.c

# సమ్మక్క-సారక్క ప్రాజెక్టుపై చంద్రబాబుతో రేవంత్ కుమ్మక్కయ్యారా?

మొదటిపేజీ తరువాయి - ప్రాజెక్టుకు చెందిన తెలంగాణ వాటా నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు దారాదత్తం చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధపడిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... తెలంగాణ ప్రజలకు సంబంధించిన అత్యంత కీలకమైన నీటి హక్కులపై కాంగ్రెస్ ప్రభుత్వం మౌనం వహించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక సీఎంల సమావేశం, తుంగభద్ర గేట్ల ప్రారంభోత్సవం తర్వాత సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి మన రాష్ట్రానికి చెందిన 47 టీఎంసీల వాటాను ఏపీ కోసం వదులుకోవడానికి సిద్ధపడ్డారనే వార్తలు నెట్టింట వ్యాపిస్తున్నాయని... దీనిపై సీఎం రేవంత్ రెడ్డి నోరు విప్పాలని డిమాండ్ చేశారు. గోదావరి నదీ యాజమాన్య బోర్డు అజెండాలో సమ్మక్క సాగర్‌కు 47 టీఎంసీలు కేటాయించే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసినా, ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కనీసం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని మండిపడ్డారు. తమ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే సమ్మక్క సాగర్ 47 టీఎంసీల ప్రాజెక్టుకు అవసరమైన అన్ని రకాల కేంద్ర అనుమతులు తీసుకొచ్చామని హరీశ్ రావు గుర్తుచేశారు. ఆఖరికి ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గానికి కూడా ఫలాలను అందించే ఈ నీటి కేటాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా వదులుకుంటుందని ప్రశ్నించారు. చంద్రబాబు మళ్లీ తెలంగాణ ప్రజల నోటికాడి ముద్దను లాక్కునేందుకు కుట్రలు పన్నుతున్నారని, తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాయడమే కాకుండా బోర్డు సమావేశాల్లో పాత అనుమతులను రద్దు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణకు నీటి విషయంలో అన్యాయం జరిగితే సహించేది లేదని, జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబును ఈ సందర్భంగా హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో 18 శాతానికి తగ్గిన వర్షపాతం లోటు

మొదటిపేజీ తరువాయి - లభించింది. వారం క్రితం 34 శాతంగా ఉన్న వర్షపాత లోటు ప్రస్తుతం 18 శాతానికి తగ్గింది. ప్రస్తుత రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు సాధారణంగా 297.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 245 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే, నగరంలోని అన్ని ప్రాంతాల్లో వర్షపాతం ఒకే రీతిలో లేదు. తిరుమలగిరిలో 45 శాతం, సైదాబాద్‌లో 35 శాతం, మారేడ్‌పల్లిలో 31 శాతం, అంబర్‌పేటలో 27 శాతం, నాంపల్లి, చార్మినార్‌లలో 26 శాతం చొప్పున అత్యధిక లోటు నమోదైంది. మరోవైపు, గోల్కొండలో సాధారణం కంటే 19 శాతం, బహదూర్‌పురాలో 5 శాతం అధిక వర్షపాతం నమోదైంది. షేక్‌పేట, అమీర్‌పేట, ముషీరాబాద్, ఆసిఫ్‌నగర్ వంటి ప్రాంతాల్లో వర్షపాతం సాధారణ స్థాయికి చేరువలో ఉంది. ఇదిలా ఉండగా, రానున్న ఏడు రోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించింది. అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఆగస్టు 10 వరకు 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ఈ వర్షాలతో పాటు పిడుగులు పడే ప్రమాదం ఉందని, ఈదురుగాలులు బలంగా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల ప్రభావంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది.

# సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు ఏసీబీ కోర్టు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి - ఉన్న రేవంత్ రెడ్డి, అధికారిక పర్యటన నిమిత్తం తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని, విదేశాలకు వెళ్లేందుకు అనుమతించాలని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, పలు షరతులతో ఆయన విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 3న జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే), అమెరికా, జర్మనీ, చైనా దేశాల్లో పర్యటించవచ్చు. అయితే, ఈ పర్యటనకు న్యాయస్థానం కొన్ని షరతులు విధించింది. రూ.1 లక్ష వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని సమర్పించాలని ఆదేశించింది. పర్యటన ప్రణాళిక, ఆయా దేశాల్లో బస చేసే వివరాలను కోర్టుకు అందించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు కేంద్ర విదేశాంగ శాఖ నుంచి రాజకీయపరమైన అనుమతి పొందాలని, పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక 2026 సెప్టెంబర్ 18 లోగా తన పాస్‌పోర్ట్‌ను తిరిగి కోర్టులో జమ చేయాలని ఆదేశాల్లో పేర్కొంది. 2015లో నమోదైన ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి మొదటి నిందితుడిగా (ఏ1) ఉన్నారు. అప్పట్లో ఆయన టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేం నరేందర్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేయాలని నామినేటెడ్ ఎమ్మెల్యే ఎల్విస్ స్టీఫెన్‌సన్‌కు రూ.50 లక్షలు లంచం ఇచ్చేందుకు ప్రయత్నించారనే ఆరోపణలపై 2015 మే 31న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఈ కేసులో దాదాపు నెల రోజుల పాటు జైలులో ఉన్న రేవంత్ రెడ్డికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ షరతుల్లో భాగంగా ఆయన తన పాస్‌పోర్ట్‌ను కోర్టుకు అప్పగించారు. విదేశాలకు వెళ్లాల్సి వస్తే ఏసీబీ కోర్టు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి, ఇతరులపై ఏసీబీ అధికారులు అవినీతి నిరోధక చట్టం, నేరపూరిత కుట్ర (ఐపీసీ 120బీ) కింద ఛార్జిషీట్ దాఖలు చేశారు. తనపై ఉన్న ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ దశలో ఉంది.

# వైఫల్యాలకు భయపడొద్దు.. కఠిన మార్గాన్నే ఎంచుకోండి

మొదటిపేజీ తరువాయి - (ఏఐ), క్వాంటం ఇంజనీరింగ్ వంటి నూతన సాంకేతికతలు సరికొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఈ భవిష్యత్ అవకాశాలను యువత అందిపుచ్చుకునేలా సిద్ధం చేసేందుకు ఆంధ్రప్రదేశ్‌లో విద్యా విధానాన్ని సమూలంగా మారుస్తున్నామని స్పష్టం చేశారు. అమరావతిలోని అమృత యూనివర్సిటీ స్నాతకోత్సవానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరుకాగా, మంత్రి లోకేశ్ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువత కేవలం ఉద్యోగార్థులుగా మిగిలిపోకూడదు, ఉద్యోగ సృష్టికర్తలుగా మారాలన్నదే మా లక్ష్యం. వారు పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, పరిశోధకులు, నాయకులుగా ఎదగాలి. ఇందుకోసం విశ్వవిద్యాలయాలను, పరిశ్రమలను మరింత దగ్గర చేస్తున్నాం. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, యువత నేర్చుకోవడానికి, నూతన ఆవిష్కరణలు చేయడానికి, నాయకత్వం వహించడానికి అవకాశాలు కల్పిస్తున్నాం" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే అత్యంత ఉత్సాహభరితమైన కాలంలో విద్యార్థులు తమ వృత్తి జీవితాన్ని ప్రారంభిస్తున్నారని, గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో ఒక గొప్ప ఎకోసిస్టమ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

### వైఫల్యాలను చూసి భయపడొద్దు

పట్టా పొందుతున్న విద్యార్థులను ఉద్దేశించి లోకేశ్ మాట్లాడుతూ, "ఈరోజు మీ ప్రయాణానికి ముగింపు కాదు, ఒక కొత్త ప్రయాణానికి ఆరంభం కావాలి. వైఫల్యాన్ని చూసి ఎప్పుడూ భయపడకండి. వైఫల్యం అంటే మీరు సమర్థులు కాదని కాదు, ప్రయత్నించే ధైర్యం మీకుందని అర్థం. విజయం ఎప్పటికీ ప్రయత్నం విరమించని వారినే వరిస్తుంది. ప్రపంచంలో మార్పు తేగలమనే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి" అని పిలుపునిచ్చారు. ఈ డిగ్రీ కేవలం విద్యార్థులది మాత్రమే కాదని, వారి తల్లిదండ్రుల త్యాగాలు, కుటుంబ సభ్యుల మద్దతు, గురువుల మార్గనిర్దేశం కూడా ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు.

### విలువలతో కూడిన విద్య అమృత ప్రత్యేకత

అమృత యూనివర్సిటీ అందిస్తున్న విద్యను మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు. "చాలా విశ్వవిద్యాలయాలు జ్ఞానాన్ని, పట్టాలను అందిస్తాయి. కానీ అమృత యూనివర్సిటీ ఆలోచించడం, నాయకత్వం వహించడం, సేవ చేయడం వంటివి నేర్పుతుంది. విద్య అంటే కేవలం కెరీర్ నిర్మించుకోవడం మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించినదని ఈ వర్సిటీ విశ్వసిస్తుంది. కరుణ, విలువలతో సమాజానికి సేవ చేయడమే విద్య అంతిమ లక్ష్యమన్న పూజ్యనీయులైన 'అమ్మ' దృక్పథం ఎంతో గొప్పది" అని కొనియాడారు. జ్ఞానం మనకు నైపుణ్యాన్ని, సాంకేతికత శక్తిని ఇస్తే, కరుణ వాటికి ఒక పరమార్థాన్ని ఇస్తుందని, అదే అమృత నేర్పే అత్యున్నత పాఠమని అన్నారు.

### నైపుణ్యంపై దృష్టి సారించండి

జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే సులువైన మార్గాన్ని కాకుండా, సవాళ్లతో కూడిన కఠినమైన మార్గాన్నే ఎంచుకోవాలని లోకేశ్ యువతకు సూచించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "మీరు ఎక్కడ మొదలుపెట్టారన్నది ముఖ్యం కాదు, ఎక్కడికి వెళ్లాలని నిర్ణయించుకున్నారన్నదే ముఖ్యం. విజయం కోసం పరుగులు తీయకుండా, అత్యుత్తమ నైపుణ్యం సాధించడంపై దృష్టి పెట్టండి. అప్పుడు విజయం మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది" అని హితవు పలికారు. నిరంతరం నేర్చుకుంటూ, కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలాన్ని కలిగి ఉండాలని కోరారు.

### యువత కలలకు అండగా ఉంటాం

"భారతదేశం గర్వపడేలా ఏదైనా నిర్మించాలని కలలు కనండి. అది కంపెనీ కావచ్చు, కొత్త టెక్నాలజీ కావచ్చు, లేదా సామాజిక కార్యక్రమం కావచ్చు. మీ కలల సాకారానికి, మీ ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వాస్తవ సమస్యలను పరిష్కరించడానికి, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి మీ జ్ఞానాన్ని ఉపయోగించండి" అని లోకేశ్ ఆకాంక్షించారు. 20 ఏళ్ల తర్వాత విద్యార్థులుగా కాకుండా పారిశ్రామికవేత్తలుగా, శాస్త్రవేత్తలుగా, ఆవిష్కర్తలుగా తిరిగి వచ్చి భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అమృత విశ్వ విద్యాపీఠం ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ విజయేంద్ర జీ, అడ్మినిస్ట్రేటివ్ డైరక్టర్ స్వామి నిజామృతానందపురి జీ, అమరావతి క్యాంపస్ రిజిస్ట్రార్ విపిన్ నాయర్, డీన్ సికె జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు భయపడేది లేదు

మొదటిపేజీ తరువాయి - రాహుల్ గాంధీ అండగా నిలిచారు. వారు "రాజ్యాంగ సంరక్షకులు" అని అభివర్ణించిన రాహుల్, తమ హక్కుల కోసం పోరాడుతున్న వారు ఎవరికీ క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన విద్యార్థులు, ముంబైలో పోలీస్ వ్యాన్‌ను అడ్డుకుని వైరల్ అయిన యువతితో కలిసి బుధవారం ఆయన తన నివాసం (10 జన్?పథ్) వెలుపల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. "ఈ యువత, వీరిలాంటి వేలాది మంది భారతీయ యువకులు చేసిన దానికి నేను గర్వపడుతున్నాను. వారు రాజ్యాంగాన్ని, భారత దేశ స్ఫూర్తిని, దేశ భవిష్యత్తును కాపాడారు. లోపభూయిష్టంగా, కుప్పకూలిపోతున్న పనికిమాలిన వ్యవస్థకు వ్యతిరేకంగా గళం విప్పడం నేరం కాదు. వారు తమ ప్రజాస్వామ్య హక్కును మాత్రమే వినియోగించుకున్నారు" అని అన్నారు.

### క్షమాపణ వివాదంపై ఆగ్రహం

జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనలో 15 ఏళ్ల బాలిక ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఆ తర్వాత కేసు నమోదు కావడంతో ఆమె సోషల్ మీడియాలో క్షమాపణ చెప్పిన విషయం తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ సహా పలు పార్టీలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించాయి. బాలికను భయపెట్టి, బలవంతంగా క్షమాపణ చెప్పించారని ఆరోపించాయి. ఈ నేపథ్యంలో రాహుల్ స్పందిస్తూ.. విద్యార్థులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా తప్పుపట్టారు. "విద్యార్థులు శాంతియుతంగా, ఎటువంటి దూకుడు లేకుండా నిరసన తెలిపారు. అయినా వారిని కొట్టారు, వేధించారు, బెదిరించారు. ఇప్పుడు వారి ఇళ్ల వద్దకు గూండాలను పంపి, క్షమాపణ చెప్పాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇది పూర్తిగా అర్థరహితమైన చర్య. మేము దీనిని అంగీకరించం" అని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి, విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మెరుగైన విద్యా వ్యవస్థ, పరీక్షా పత్రాల లీకేజీలకు ముగింపు, యువతకు సురక్షితమైన భవిష్యత్తు కావాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.

### మా గళం వినిపిస్తూనే ఉంటాం: విద్యార్థులు

ఈ సమావేశంలో ముంబైలో పోలీస్ వ్యాన్‌ను అడ్డుకున్న విద్యార్థి కార్యకర్త రియా అహిర్ మాట్లాడుతూ.. "నేను ముంబైలో పోలీస్ వ్యాన్‌ను ఆపిన అమ్మాయినే. నా గురించి ఇప్పుడు రకరకాల కథనాలు ప్రచారం చేస్తున్నారు. నేను పోలీసుల విధులకు ఆటంకం కలిగించలేదు. 20 మంది విద్యార్థులను అక్రమంగా నిర్బంధించకుండా అడ్డుకున్నాను. దీనికోసం ఇప్పుడు నన్ను వేధిస్తున్నారు. జూలై 27న పోలీసులకు ఫిర్యాదు చేసినా, ఆగస్టు 5 వచ్చినా ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అయితే, నేను ఎవరికోసమైతే నిలబడ్డానో, ఆ యువత ఇప్పుడు నాకు అండగా నిలబడటం సంతోషంగా ఉంది" అని తెలిపారు. మరో నిరసనకారిణి ఫరా నాజ్ మాట్లాడుతూ.. "జూలై 20న మేము జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. మమ్మల్ని అదుపులోకి తీసుకుని దేశద్రోహులుగా ముద్ర వేశారు. ఎవరు ఏమనుకున్నా, మా దేశం కోసం, మా హక్కుల కోసం మా గళం వినిపిస్తూనే ఉంటాం" అని ధీమా వ్యక్తం చేశారు.

# పాక్ వేడుకున్నా వెంటనే ఒప్పుకోలేదు

మొదటిపేజీ తరువాయి - భారత మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడించారు. భారత్ నిర్దేశించుకున్న సైనిక లక్ష్యాలు పూర్తయ్యే వరకు వేచి ఉండాలని నిర్ణయించినట్టు చెప్పారు. ఓ మీడియా కార్యక్రమంలో మాట్లాడిన చౌహాన్.. 2025 మే 10న ఉదయం డీజీఎంఓ హాట్‌లైన్ ద్వారా పాకిస్థాన్ కాల్పుల విరమణ కోరినట్లు వెల్లడించారు. అయితే అప్పటికీ భారత ప్రణాళికలో ఉన్న దాడుల్లో సగం కూడా పూర్తి కాలేదని తెలిపారు. అందుకే వెంటనే స్పందించకుండా మధ్యాహ్నం వరకు ఆపరేషన్ కొనసాగించామని వివరించారు. మే 9 రాత్రి నుంచి మే 10 మధ్యాహ్నం వరకు పాకిస్థాన్‌లోని 11 సైనిక స్థావరాలు, వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని తెలిపారు. హ్యాంగర్లు, రాడార్ కేంద్రాలు, యుద్ధ విమానాలకు గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. పాకిస్థాన్‌లోని ఏ సైనిక స్థావరమైనా భారత బలగాల పరిధిలోనే ఉందనే సందేశం ఇవ్వడమే లక్ష్యమని చెప్పారు. రావల్పిండిలోని నూర్ ఖాన్ ఎయిర్‌బేస్, రహీమ్ యార్ ఖాన్, భోలారి వంటి కీలక స్థావరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఆ స్థావరాల్లో ఇప్పటికీ మరమ్మతులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పాకిస్థాన్ తమ దాడులు విజయవంతమయ్యాయని భావించి తొలుత ధీమా ప్రదర్శించినా, భారత ప్రతిదాడుల తీవ్రత చూసి వెనక్కి తగ్గిందని అనిల్ చౌహాన్ అన్నారు. యుద్ధం కొనసాగితే మరింత నష్టం తప్పదని పాక్ గ్రహించిందని వివరించారు. ఉదయం 9.30 గంటలకే కాల్పుల విరమణ కోరినా, వెంటనే అంగీకరించలేదని చెప్పారు. మరింత స్పష్టమైన విజయం సాధించాలనే ఉద్దేశంతో మరో రెండు దఫాల దాడులు జరిపిన తర్వాతే కాల్పుల విరమణకు అంగీకరించినట్టు వెల్లడించారు. 2025 మే 7న పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ప్రారంభించింది. తొలి దశలో పాకిస్థాన్‌లోని జైష్-ఎ-మహ్మద్, లష్కరే తోయిబాకు చెందిన తొమ్మిది ఉగ్ర శిబిరాలపై దాడులు చేసింది. అనంతరం పాకిస్థాన్ డ్రోన్లు, క్షిపణులతో ప్రతిదాడికి ప్రయత్నించగా, వాటిని భారత బలగాలు అడ్డుకున్నాయి. ఆ తర్వాత పాకిస్థాన్ సైనిక స్థావరాలపై భారత్ దాడులు మరింత ఉద్ధృతం చేసింది. యుద్ధభూమిలో పరిస్థితులను వేగంగా అంచనా వేసే సామర్థ్యం భారత బలగాలకు ప్రధాన బలమని అనిల్ చౌహాన్ అన్నారు. తమ దాడుల ప్రభావంతో పాటు పాకిస్థాన్ దాడుల ఫలితాలను కూడా త్వరగా విశ్లేషించగలిగామని, అందుకే వేగంగా నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.

# మూడు రోజుల్లో క్షమాపణలు చెప్పండి

మొదటిపేజీ తరువాయి - ఈ వ్యవహారంపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, ఇందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పార్లమెంట్ కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీ సూచించింది. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబె నేతృత్వంలోని ఈ కమిటీ, ప్రధాని వీడియో తొలగింపును ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రధాని వీడియోను తొలగించడం తీవ్రమైన విషయంగా పేర్కొంది. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఫేస్‌బుక్‌కు ప్రస్తుతం ఉన్న 'సేఫ్ హార్బర్' రక్షణను తొలగించే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉందని కమిటీ హెచ్చరించినట్టు సమాచారం. అలా జరిగితే సోషల్ మీడియా సంస్థ అధికారులపై నేరుగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసే అవకాశం ఉంటుందని తెలిపింది. జులై 23న ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సెల్ఫీ వీడియోను పోస్టు చేశారు. తర్వాత అదే వీడియోను ఫేస్‌బుక్‌లో కూడా షేర్ చేశారు. విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ప్రశ్నాపత్రాల లీకేజీపై కఠిన చర్యలు తీసుకుంటామని దాంట్లో హామీ ఇచ్చారు. అయితే ఫేస్‌బుక్‌లో ఆ వీడియో కొద్దిసేపు కనిపించకుండా పోవడంతో వివాదం చెలరేగింది. విమర్శలు రావడంతో మెటా వెంటనే ఆ పోస్టును పునరుద్ధరించింది. ఇటీవల పార్లమెంటరీ కమిటీ ఎదుట హాజరైన మెటా ప్రతినిధులు, ఇది సాంకేతిక లోపం వల్ల జరిగిందని క్షమాపణ చెప్పారు. అయితే ఐటీ శాఖ ఆ వివరణను పూర్తిగా అంగీకరించలేదు. నిజంగా సాంకేతిక లోపమే అయితే అలాంటి సమస్యలు మళ్లీ రాకుండా మెటా తన వ్యవస్థలను మెరుగుపరచాలని సూచించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన అసభ్యకర కంటెంట్ ప్రకటనల రూపంలో కనిపిస్తున్న వ్యవహారంపైనా మెటాపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నోటీసు ఇచ్చింది. ఈ అంశంపై పార్లమెంటరీ కమిటీ మరోసారి హెచ్చరిక జారీ చేసింది. గూగుల్, యూట్యూబ్, ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ సహా అన్ని సోషల్ మీడియా వేదికలు చిన్నారులపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్‌ను కట్టడి చేసే నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కమిటీ స్పష్టం చేసింది. ఉల్లంఘనలు జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# హార్ముజ్‌ను వెంటనే తెరవకుంటే ఇరాన్‌కు ట్రంప్ ఘాటు హెచ్చరికలు



మొదటిపేజీ తరువాయి - చేసింది. దీంతో ఇరు దేశాల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా మారాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. హార్ముజ్ జలసంధి అంశంలో త్వరలోనే నిర్ణయం వస్తుందని చెప్పారు. "జలసంధిని వెంటనే తెరవాలి. ఒకటి రెండు రోజుల్లోనే పరిణామాలు స్పష్టమవుతాయి. లేకపోతే ఇరాన్ తీవ్ర మూల్యం చెల్లించాల్సి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. అంతకుముందు వైట్ హౌస్‌లో కూడా ట్రంప్ ఇదే అంశంపై మాట్లాడారు. ఇరాన్‌కు ఇది చివరి అవకాశం అని పేర్కొన్నారు. హార్ముజ్ జలసంధిని తెరవడంపై చర్చలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఇరాన్ వెంటనే ఖండించింది. ప్రస్తుతం అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి తెలిపారు. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మినహా చర్చల బృందంలోని సభ్యులంతా ఇరాన్‌లోనే ఉన్నారని వెల్లడించారు. దీనిపై ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో స్పందించారు. సమావేశం కావాలని కోరుతూ, మరోవైపు చర్చలు లేవని చెప్పడం ఇరాన్ నాయకత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. అయితే ఒమన్‌తో మాత్రం సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఇరాన్ వెల్లడించింది. హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా భద్రత కోసం తాత్కాలిక ఏర్పాట్లపై చర్చలు జరుగుతున్నాయని తెలిపింది. ఈ చర్చల్లో మరే ఇతర దేశం భాగస్వామి కాదని స్పష్టం చేసింది.


# తెలంగాణ ధనిక రాష్ట్రం.. అది రోశయ్య చలవే

మొదటిపేజీ తరువాయి - ఆత్మగౌరవం, ముందుచూపు, విజ్ఞత వారి డీఎన్ఏలోనే ఉన్నాయని సీఎం ప్రశంసించారు. ఎంతోమంది పేదరికంలో ఉన్నా, ఆత్మగౌరవానికి విలువిచ్చి తమను పేదవారిగా చెప్పుకోవడానికి ఇష్టపడరని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు వంటి మహనీయులు ఆర్యవైశ్య వర్గానికి చెందినవారేనని గుర్తుచేశారు. ఆర్యవైశ్యులకు దక్కాల్సినంత గుర్తింపు రాలేదని పేర్కొన్న సీఎం, ఈ ఆత్మగౌరవ భవనం పేద ఆర్యవైశ్యుల అవసరాలు తీర్చాలని ఆకాంక్షించారు. భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఘనంగా ఖైరతాబాద్ గణనాథుడి ఆవిష్కరణ.. రేపే తొలి పూజ

మొదటిపేజీ తరువాయి - సందడి అప్పుడే మొదలైంది. ప్రసిద్ధ ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహాన్ని నిర్వాహకులు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ ఏడాది 72వ ఉత్సవాల్లో భాగంగా 69 అడుగుల ఎత్తుతో 'పంచముఖ సంకటహర మహాగణపతి' రూపంలో గణనాథుడు కొలువుదీరాడు. విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంటనే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకోవడం ప్రారంభించారు. ఈసారి స్వామివారు ఐదు ముఖాలు, ఐదు పడగల సర్పం, బహుళ హస్తాలతో సంకటాలను హరించే రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గణపతికి ఒకవైపు 15 అడుగుల సోమనాథ జ్యోతిర్లింగం, మరోవైపు కాళికామాత విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పర్యావరణ హితంగా రూపుదిద్దుకున్న ఈ విగ్రహ నిర్మాణంలో సుమారు 30 టన్నుల నదీ మట్టి (రాజస్థాన్ బనాస్ నది నుంచి), 20 టన్నుల ఇసుక, 25 టన్నులకు పైగా స్టీల్‌తో పాటు గడ్డి, సేంద్రియ రంగులను ఉపయోగించారు. ప్రఖ్యాత శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ పర్యవేక్షణలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన 150 మందికి పైగా కళాకారులు మూడు నెలల పాటు శ్రమించి ఈ భారీ విగ్రహాన్ని రూపొందించారు. గత జూన్‌లో కర్రపూజతో పనులు ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పర్వదినమైన సోమవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా మహాగణపతికి తొలి పూజ నిర్వహించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా భక్తుల దర్శనాలు ప్రారంభమవుతాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా త్వరలో స్వామివారిని దర్శించుకోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 25 వరకు పూజలు కొనసాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, హైదరాబాద్‌లోని మరో ప్రసిద్ధ గణపతి మండపమైన బాలాపూర్‌లో ఈ ఏడాది పూరీ జగన్నాథ్ ఆలయ థీమ్‌తో మండపాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

# సేతానం ఉరికి.. సర్కారే తలారి




ఆదిలాబాద్ అన్నదాత తెలంగాణకు ఏదో చెప్పాలనుకున్నాడు. ఆ అమరుడైన దేవ్‌రావు ఇంతకీ మనకేం చెప్పాలనుకున్నాడు..? చెట్టుపై వాలిన పిట్ట ప్రాణాలకు ప్రమాదమొచ్చిందని చెప్పదలుచుకున్నాడా? పంట పొలాల్లో మిడతల దండు మాటేసిందని మనలందరినీ హెచ్చరించదలిచాడా? ఇదేదో తెలిపేందుకే, దేవ్‌రావు బలవన్మరణానికి బ్యాంకును వేదికగా చేసుకున్నాడు. తెలంగాణ నేల మీద అన్యాయంపై తిరుగుబాటు అనేది చారిత్రక సహజత్వం. భోళాతనం, బెబ్బులి గుణం రెండూ ఒకే ఒంట్లో ఒదిగి ఉండే మనుషుల సమూహం తెలంగాణ. ఆ స్వభావంతోనే దేశంలోనే వైవిధ్యమైన చరిత్రను తెలంగాణ సొంతం చేసుకున్నది. మరీ ముఖ్యంగా మన రైతాంగానిది రాజీలేని జీవన సౌందర్యం. సద్ది మూటల్లో ఉద్యమాలను బతికించడం దగ్గరి నుంచి, స్వయం పాలనలో సిరులను పండించడం వరకు ఇక్కడి మట్టి మనుషులది ఒడువని చరిత్ర. నిజానికి రైతు సహజ సిపాయి కదా! అపాయాలపై, వైపరీత్యాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగినవాడు. మట్టికి, మేఘానికి మధ్య, నీటికి, విత్తుకు నడుమ అడ్డంపడే కంచెలపై సంపూర్ణ జ్ఞానం రైతులకు ఉంటుంది. ఈ సహజ సిపాయి, అసహజ మరణాన్ని ఆహ్వానించడం వెనుక ఏ ఆవేదనాగ్ని ఉంటుందో తెలంగాణకు గతానుభవం నేర్పించే ఉన్నది. వ్యవస్థలపై విశ్వాసం ఆవిరైనప్పుడు, చావులోనూ సందేశాన్ని, ధిక్కారాన్ని ప్రదర్శించే సమాజం తెలంగాణ. పదేండ్ల కిందట ఊర్ల మెడకు వేలాడిన ఉరితాళ్లు, పురుగుల డబ్బాలు మోగించిన చావు మేళాలు స్వయం పాలనలో మాయమవ్వడంతో చాలామంది యాది మరిచారు. కానీ, దేవ్‌రావు ఆత్మహత్యలో నాటి మరణ మృదంగం మళ్లీ చాటింపు వేసింది. కాంగ్రెస్ సర్కార్ మోసాన్ని బ్యాంకులోనే బట్టలిప్పి నగ్నంగా నిలబెట్టి, ఊపిరి వదిలిన దేవ్‌రావు ఉదంతం జరిగి 24 గంటలు కూడా గడవకముందే, అదే ఆదిలాబాద్ జిల్లాలో రాథోడ్ గోకుల్ అనే మరో గిరిజన రైతు రుణఘాతానికి రాలిపోయాడు. ఇలా రేవంత్ రెడ్డి సర్కార్ ఏడాది పాలనలో 406 మంది రైతులు బలవన్మరణానికి బలైపోవడం ఎంత దారుణం? ఏడాదిలోనే తెలంగాణ ఎద పగలడం ఆవేదన కలిగిస్తున్నది. వాస్తవానికి ఆత్మహత్యలు లేని తెలంగాణనే కాదు, దేశం అవసరాలకూ ఆదరువుగా రాష్ట్రాన్ని నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. వ్యవసాయంలో విశ్వాసాన్ని పండించి, పల్లెల్లో పండుగల ప్రభంజనం సాకారం చేసింది. కేసీఆర్ ప్రభుత్వం రగిలించిన వ్యవసాయ విప్లవం వల్ల 2014కు మునుపు కోటి ఎకరాల్లో కూడా పొడవని విత్తులు, 2023 నాటికి 2.68 కోట్ల ఎకరాల్లో పచ్చని పంటగా విస్తరించింది. రాష్ట్ర ఏర్పాటు నాడు 68 లక్షల టన్నుల వరి ధాన్యం మాత్రమే ఉత్పత్తి అయితే, 2023 నాటికి 350 లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగి, దేశంలోనే రికార్డ్‌ను మన రాష్ట్రం నమోదు చేసింది. తడి ఎండి తంగేడు పూల చెట్లు కూడా మొలవని ఎడారుల్లా మారిన పొలాలు, ఆకు పచ్చని పైటను తొడుక్కోవడం వెనుక కేసీఆర్ సర్కార్ పడ్డ శ్రమ ఇప్పుడు చాలామందికి అర్థమవుతున్నది. ఈ ప్రభుత్వం మా కోసమే అనే విశ్వాసం కలిగిస్తే, రైతులు రత్నాలు పండిస్తారు. అదే అన్నదాతలకు ఇది సవతి తల్లి ప్రేమ చూపుతున్న సర్కార్ అనేది మదిలో పడితే, ఒడ్డున పడ్డ చేపలా విలవిలలాడిపోతారు. ప్రేమగల్ల ప్రభుత్వానికీ, మోసకారి సర్కార్‌కు మధ్య వ్యత్యాసాన్ని నేడు తెలంగాణ రాష్ట్రం కండ్లారా చూస్తున్నది. 24 గంటల ఉచిత విద్యుత్తు కోసం రూ.36,899 కోట్లు, రైతుబంధు కోసం రూ.73 వేల కోట్లు, బీమా కోసం 6,861 కోట్లు, వరిధాన్యం కొనుగోలు కోసమే 1,34,768 కోట్లు, ఇతర పంటల సేకరణకు రూ.11,439 కోట్లు, విత్తనాల ఎరువుల రాయితీకి రూ.983 కోట్లు, రుణమాఫీ అమలుకు రూ.30 వేల కోట్లు ఇలా ఖజానాను రైతాంగానికి వెన్నెముకగా నిలబెట్టింది కేసీఆర్ ప్రభుత్వం. సాగు నీటికి ఊటబాయిలా రాష్ట్రాన్ని మార్చేందుకు రూ.1,76,000 కోట్లు ఖర్చుచేసింది. కేసీఆర్ సర్కార్ తీసుకున్న ఎన్నో సాహసోపేత చర్యల వల్ల రైతుల కన్నీరు ఆగి, రాష్ట్రం పంటను కన్నది. పదేండ్లలో విభజన సమస్యలు, కరోనా, పెద్దనోట్ల రద్దు, కేంద్ర కొర్రీలు ఇలా ఎన్నో అవాంతరాలు సలుపుతున్నా, బీఆర్ఎస్ ప్రభుత్వం, తన భుజానికెత్తుకున్న నాగలిని కిందకి దించనేలేదు. ఇవన్నీ గతంలో రాసినా, చెప్పినా ఎందుకో చాలామంది చెవికెక్కకపోయేది. కానీ, ఏడాది గడిచాక, విశ్వాస ఘాతుకానికి అలవోకగా వొడిగతున్న రేవంత్‌రెడ్డి సర్కార్ తీరును రుచి చూసిన తర్వాత, నేడు అందరికీ మనసున పడుతున్నది. కాంగ్రెస్ సర్కార్ నమ్మబలికిన రుణమాఫీ గ్రామాల్లో ముప్పై శాతం కూడా కాక, రైతు భరోసా అసలుకే రాక, సర్వేలు, డిక్లరేషన్ ఫారమ్‌ల డ్రామాలు చూడలేక రైతుల గుండెలు మండుతున్నాయి. రైతులు ఏ ఉపద్రవాన్నైనా ఎదుర్కొంటారు కానీ సర్కార్ వెన్నుపోటును అసలుకే జీర్ణించుకోలేరు. అందువల్లనే రాష్ట్ర రైతాంగం రగిలిపోయింది. ఏడాది ఎగ్గొట్టి, స్థానిక సంస్థల ఎన్నికల కోసం కొర్రీలతో రైతులు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా అందిస్తామంటున్నారు. ఉపాధి హామీ ప్రకారం 29 లక్షల జాబ్ కార్డు దారులకు ఎలాంటి భూమి లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 20 రోజుల పనిదినాల నిబంధన పేరిట 19 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసాను ఎగ్గొట్టే ఎత్తులు వేస్తున్నారు. ఇట్లా అన్ని హామీలకు కొర్రీలు పెడుతూ, కాంగ్రెస్ పార్టీ సర్కార్ ఎన్నికల కోసం కాకమ్మ కథలు వల్లిస్తూనే ఉన్నది. ఒక మెతుకు చేతిలోకి తీసుకొని, బువ్వ ఉడికిందో లేదో చెప్పేసే వ్యవసాయదారులు, ఏడాది ఎగవేతల ఏలుబడిని అనుభవించిన తర్వాత రేవంత్ రెడ్డి సర్కార్‌ను ఇంకా విశ్వసిస్తారా? అసలు మాయముంతెరగని విన్యాసాల సర్కార్ అని అర్థమైపోయిన తర్వాత అన్నదాతలకు భరోసా ఎలా కలుగుతుంది? గ్యారెంటీలే కాదు నీటి కటకట, ఎరువుల కొరత ఇలా ఎన్నో ఇక్కట్లను ఈ ఏడాది అందరూ చవిచూశారు. పైగా ఆలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు ఫార్మాల పేరిట, రకరకాల కారణాలు చెప్పి, రైతుల భూములకే ఎసరు పెట్టే ప్రయత్నాలు తీవ్రమయ్యాయి. నిన్నటికి నిన్న నాగర్‌కర్నూల్ జిల్లా మైలారంలో మైనింగ్ ముప్పును ఎదిరించినందుకు గ్రామస్థులందరినీ అరెస్ట్ చేశారు. వారికి అండగా నిలబడిన పౌర హక్కుల సంఘాల నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డిది నియంత సర్కార్ అని బీఆర్ఎస్ మాత్రమే కాదు హక్కుల సంఘాలు సైతం ఈసడించుకుంటున్నాయి. వీటన్నింటికి పరాకాష్ఠగా గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ రైతులకు దూరం చేసే పన్నాగాలు పన్నుతున్నారు. కాళేశ్వరంపై ఏడాది కాలంగా జరుగుతున్న దాడి, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలపై నిర్లక్ష్యం వెనుక హస్తం సర్కార్‌ను పురిగొల్పుతున్న అదృశ్య హస్తం మరొకటి ఉన్నదని అర్థమైపోతున్నది. ఎందుకిదంతా? ఎవరి కోసం ఈ పనులన్నీ? రైతులు రాలిపోతుంటే, సింగపూర్ రంగుల లోకం కథలు చెప్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ తీరు దారుణం. తెలంగాణ ప్రాధాన్య రంగాలను పండబెడుతూ, ఊహల్లో ఊరేగమంటున్న కాంగ్రెస్ సర్కార్ విధానం విడ్డూరంగా ఉన్నది. రైతులు, విద్యార్థుల బలవన్మరణాలు, అక్రమ అరెస్టులు, ఎన్‌కౌంటర్లు ఇలా తెలంగాణను మళ్ళీ దారి తప్పిస్తున్నారు. సర్కారే సేతానం ఉరికి తలారి పాత్ర పోషిస్తుండటం ప్రజలలో వేదనాగ్నిని రాజేస్తున్నది. ఇవన్నీ చూసిన తర్వాత రాబోయే రోజుల్లో రైతులకు, రాష్ట్రానికి మరింత ముప్పు పొంచి ఉన్నదనేది అర్థమైపోతున్నది. బహుశా మనల్నందరినీ మేల్కొనమని హెచ్చరించేందుకే కాబోలు, బ్యాంక్ సాక్షిగా రైతు దేవ్‌రావ్ కన్నుమూశాడేమో? కాంగ్రెస్ సర్కార్ నమ్మబలికిన రుణమాఫీ గ్రామాల్లో ముప్పై శాతం కూడా కాక, రైతు భరోసా అసలుకే రాక, సర్వేలు, డిక్లరేషన్ ఫారమ్‌ల డ్రామాలు చూడలేక రైతుల గుండెలు మండుతున్నాయి. రైతులు ఏ ఉపద్రవాన్నైనా ఎదుర్కొంటారు కానీ సర్కార్ వెన్నుపోటును అసలుకే జీర్ణించుకోలేరు. అందువల్లనే రాష్ట్ర రైతాంగం రగిలిపోయింది. ఉపాధి హామీ ప్రకారం 29 లక్షల జాబ్ కార్డు దారులకు ఎలాంటి భూమి లేదని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 20 రోజుల పనిదినాల నిబంధన పేరిట 19 లక్షల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసాను ఎగ్గొట్టే ఎత్తులు వేస్తున్నారు. ఇట్లా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోసం కాకమ్మ కథలు వల్లిస్తూనే ఉన్నది.

## బార్లీ గింజలతో నీళ్లను ఇలా తయారు చేసి తాగండి చెప్పలేనన్ని లాభాలు కలుగుతాయి

ఆరోగ్యంగా ఉండేందుకు అందరూ రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం తినడంతోపాటు రోజూ యోగా లేదా వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం చేస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే ఎలాంటి వ్యాధులు రాకుండా 100 ఏళ్లు జీవించవచ్చని చాలా మందికి అర్థం అవుతోంది. అందుకనే ఆరోగ్యకరమైన మార్గాల వైపు చూస్తున్నారు. అయితే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పలు రకాల ఆహారాలు కూడా ఎంతగానో దోహదపడతాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు అనేక విధాలుగా మేలు జరుగుతుంది. అయితే అలాంటి ఆహారాలు మనకు అందుబాటులోనే ఉన్నాయి. కానీ చాలా మందికి వాటి గురించి తెలియదు. వాటిల్లో బార్లీ గింజలు కూడా ముఖ్యమైనవే అని చెప్పవచ్చు.

**మలబద్దకం తగ్గుతుంది..**

బార్లీ గింజలు మనకు మార్కెట్‌లో లభిస్తాయి. వీటిని బీర్ తయారీకి ఉపయోగిస్తారని అందరికీ తెలిసిందే. అయితే బార్లీ గింజలను నీటిలో మరిగించి ఆ నీళ్లను రోజూ తాగుతుంటే ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. బార్లీ గింజలను గుప్పెడు తీసుకుని 2 గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. అనంతరం ఈ నీళ్లను వడకట్టి ఒక గ్లాస్ మోతాదులో రోజూ ఉదయం, సాయంత్రం తాగాలి. రెండు సార్లు తాగలేమని అనుకునేవారు రోజుకు 1 గ్లాస్ తాగవచ్చు. బార్లీ గింజల నీళ్లు చప్పగా ఉంటాయి. కనుక రుచి కోసం ఆ నీటిలో తేనె, నిమ్మరసం వంటివి కలిపి కూడా తాగవచ్చు. ఇలా బార్లీ గింజల నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది.



**హార్ట్ ఎటాక్ రాదు..**

బార్లీ గింజల నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. బార్లీ గింజల నీళ్లను సేవిస్తుంటే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అలాగే ఈ నీళ్లను సేవిస్తుండడం వల్ల షుగర్ లెవల్స్‌ను కూడా తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి బార్లీ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ తాగితే ఎంతగానో ఫలితం ఉంటుంది.

# ట్రంప్ ప్రకంపనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో విడత అధికార పగ్గాలను చేపట్టిన తొలి రోజే తన పాలన ఎలా ఉండబోతున్నదో రుచి చూపించారు. అదుపు తప్పి అదే పనిగా పేలుతున్న తుపాకీలోంచి తూటాలు వెలువడినట్టుగా ఆయన అధ్యక్ష ఫర్మానాలను శరపరంపరగా వెలువరించారు. ఒకటి కాదు, రెండు కాదు 78 ఫర్మానాలు. బరబరా వాటిపై సంతకాలు గెలికేసి, 'తాంబూలాలు ఇచ్చేశాను ఇక తన్నుకు చావండి' అన్నట్టుగా పెన్నులను సభికుల పైకి విసిరేశారు. ఒక్కో ఫర్మానా ఒక్కో సంచలనం. అన్నీ సుదూర పర్యవసానాలు కలిగినవే. ముఖ్యంగా భారతీయులకు ప్రత్యేకించి విపత్కరమైనవి కూడా వాటిలో ఉన్నాయి. అందులో అత్యంత కీలకమైంది జన్మతః పౌరసత్వ రద్దు నిర్ణయం. డజన్ల కొద్దీ జారీచేసిన ఫర్మానాల్లో అమెరికాను అంతర్గతంగానూ, బయటి ప్రపంచాన్ని అతలాకుతలం చేసేవి చాలానే ఉన్నాయి. అమెరికా పూర్వవైభవ పునరుద్ధరణ నినాదంతో గెలిచిన ట్రంప్ శరణార్థులను ప్రత్యేకించి లక్ష్యంగా చేసుకుంటారనే అనుమానాలు నిజమయ్యాయి. ప్రస్తుతానికి వారి ప్రవేశాన్ని తాత్కాలికంగా స్థగితం చేశారు. మెక్సికో సరిహద్దులకు సైన్యాన్ని తరలించి మరీ కట్టుదిట్టం చేశారు. ప్యారిస్ పర్యావరణ ఒప్పందం నుంచి, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి ఉపసంహరించుకుంటూ తీసుకున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు గురవుతున్నది. ఇది విశ్వవేదికలపై సభ్యదేశంగా అమెరికా తన బాధ్యతల నుంచి తప్పుకోవడం తప్ప మరోటి కాదు. మగ, ఆడ తప్ప మూడో లింగమనేది గుర్తించబోమనేది మరో తిరోగామి చర్య. అమెరికా సామాజికంగా సాధించిన ముందంజను ఇది నిర్వీర్యం చేస్తుంది. ఇండియా సహా బ్రిక్స్ దేశాలు డాలర్‌ను పక్కన పెట్టే ఆలోచనను ఆచరణలో పెడితే వంద శాతం టారిఫ్ పెంచుతాననేది మరో దుందుడుకు నిర్ణయం. వీటన్నిటి వల్ల భారత్ స్టాక్ మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం పడి ఒక్కరోజే లక్షల కోట్ల సంపద ఆవిరి కావడం గమనార్హం. ట్రంప్ తీసుకున్న తీవ్ర నిర్ణయాలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు చైనా, యురోపియన్ యూనియన్ ట్రంప్ టారిఫ్ బెదిరింపులను తప్పుబట్టాయి. అవి రక్షణవాద వాణిజ్య విధానాల కిందకు వస్తాయని విమర్శించాయి. ఇంకోవైపు అనేక ఫర్మానాల్లోని అంశాలు అసలు అధ్యక్ష కార్యనిర్వాహక పరిధిలోకి రావనే మాట కూడా న్యాయనిపుణుల నుంచి వినిపిస్తున్నది. ఉదాహరణకు దాదాపు వందేండ్లకు పైగా అమల్లో ఉన్న జన్మతః పౌరసత్వ సంప్రదాయాన్ని తోసిపుచ్చుతూ తీసుకున్న నిర్ణయం న్యాయ పరిశీలనలో నిలవగలదా? అనేది ప్రశ్న. ఈ సరికే హక్కుల సంఘాలు కేసులు వేయడం గమనార్హం. ఒకప్పుడు అమెరికా ఐసోలేషనిస్టు విధానాలు అనుసరిస్తూ ఒంటికొమ్ము సొంటికాయలా ప్రపంచ పరిణామాలకు దూరంగా ఉండిపోయేది. కానీ రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత అగ్రరాజ్యంగా, ఆర్థిక, సైనికశక్తిగా ఎదగడంతో భూమి మీదగల సమస్త దేశాలతో అనుబంధం పెనవేసుకుపోయింది. వాణిజ్య ప్రయోజనాల కోసం దానిని బలిచేయడం సమర్థనీయం కాదు. ప్రపంచ శాంతి, సమృద్ధిలో అమెరికా తనవంతు సానుకూల పాత్ర పోషించాల్సి ఉన్నది.

# అమెరికాలో భారతీయం ఆగమాగం!

అమెరికా సంయుక్త రాష్ట్రాలు. ఏకైక అగ్రరాజ్యం పేరు ఇది. అనేక జాతుల సమాహారంగా ఇది విలసిల్లుతున్నది. 'వలసొచ్చిన వారి దేశం'గా దీనికి మరో పేరున్నది. జర్మనీ నుంచి అమెరికా వచ్చి స్థిరపడిన ఒక కుటుంబ వారసుడు డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా రెండోసారి జనవరి 20న ప్రమాణం చేయడంతో ప్రపంచంలో అతి గొప్ప ప్రజాస్వామ్యంగా, ఉదారవాద రాజ్యంగా అమెరికాకు ఉన్న పేరు మరింతగా బలహీనపడటానికి బలమైన బీజం పడింది. అమెరికా గడ్డపై పుట్టిన వారందరికీ పౌరసత్వం ఇచ్చే (రాజ్యాంగ సవరణ ద్వారా వచ్చిన) చట్టాన్ని ట్రంప్ రద్దు చేయడం అమెరికా ఒక దేశంగా అవతరణకు దారితీసిన ప్రజాతంత్ర మానవతా మూల సూత్రాలకు విరుద్ధం. డొనాల్డ్ ట్రంప్ దేశాధ్యక్షుడిగా కిందటేడాది నవంబర్ మొదటి వారంలో ఎన్నికైనప్పటి నుంచీ ప్రపంచ ప్రజల్లో ముఖ్యంగా భారతీయుల్లో ఏర్పడిన భయాందోళనలు నిజమైనవేనని తేలిపోయింది. అమెరికా వచ్చి స్థిరపడేవారిలో మొదటి రెండు స్థానాల్లో ఉన్న భారతీయులకు ట్రంప్ ఆదేశాలు శరాఘాతంగా మారుతున్నాయి. ప్యారిస్ పర్యావరణ పరిరక్షణ ఒప్పందం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి వైదొలగడం, బ్రిక్స్ దేశాల సరుకులపై నూరు శాతం సుంకాల ప్రతిపాదన సహా మొదటిరోజే 26 ఆదేశాలు ట్రంప్ జారీచేసి భయోత్పాతం సృష్టించారు. మొత్తం 42 అధ్యక్ష 'ఆదేశాల'తో ఇతర దేశాల ప్రజలను బెంబేలెత్తించారు. పూర్వ అధ్యక్షుడు జో బైడెన్ గతంలో ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేసి కొత్త 'ఇనుప తెర' పాలనకు తెరతీశారు. దాదాపు వందేండ్ల క్రితం ట్రంప్ పూర్వీకుల దేశం జర్మనీలో అవతరించిన నియంత అడాల్ఫ్ హిట్లర్ పోకడల దిశగా నేడు అమెరికా పయనిస్తున్నదా? అనే అనుమానం ఆయన తాజా నిర్ణయాలను బట్టి కలుగుతున్నది. 18వ శతాబ్దం చివరలో మానవాళికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల విలువను చాటిచెప్పిన ఫ్రెంచ్ విప్లవానికి స్ఫూర్తినిచ్చిన స్వాతంత్ర్య సమరం సాగిన అమెరికాలోనే ఇలాంటివి జరుగుతున్నాయా? ఇంతటి అమానవీయ నిర్ణయాలకు, చర్యలకు అవకాశాల 'స్వర్గం' అమెరికా ఎలా వేదిక అవుతున్నది? అసలు ట్రంప్ నిర్ణయాలు, ఆదేశాలు న్యాయ పరీక్షకు నిలుస్తాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మానవాళి ఆలోచనల రూపురేఖలు మారడానికి దోహదం చేసిన 19వ శతాబ్దపు రాజనీతి తత్వవేత్త కారల్ మార్క్స్ అమెరికా భవితవ్యం గురించి వేసిన అంచనా తప్పేమో అనే సంశయం కలుగుతున్నది. 'ఎలాంటి చారిత్రక మోతబరువు లేని అమెరికా ఎప్పటికీ మెరుగైన రాజ్యంగా మనగలుగుతుంది. ఐరోపా దేశాలకు అలాంటి అవకాశం లేదు' అంటూ ఆయన ఒక వ్యాసంలో అభిప్రాయపడ్డారు. అమెరికా మొదటి నుంచీ ఐరోపా దేశాలకు చెందిన శ్వేత జాతీయుల రాకను



ఎక్కువ ఆహ్వానించింది. అమెరికాలో కొన్నేండ్లు నివసించాక శ్వేత జాతేతరులకు పౌరసత్వం పొందే అవకాశం 20వ శతాబ్దం ప్రథమార్థంలో మాత్రమే అనేక న్యాయ పోరాటాల ద్వారా వచ్చింది. భారత సంతతికి చెందిన తొలి వ్యక్తి భగత్‌సింగ్ థిండ్‌కు సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత 1935లో అమెరికా కాంగ్రెస్ శాసనం ద్వారా పౌరసత్వం లభించింది. అయితే, డాక్టర్లు, ఇంజినీర్ల వంటి నిపుణుల అవసరం పెరగడంతో 1965లో ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ పాలనలో ఇతర దేశాల వారి రాకకు అడ్డంకులుగా ఉన్న నిబంధనలను అమెరికా సర్కారు తొలగించింది. అప్పటి నుంచి భారతీయ వైద్యులు, ఉన్నత ప్రతిభాపాటవాలున్న నిపుణులు అమెరికా వెళ్లి స్థిరపడటం వేగం పుంజుకున్నది. 1990ల చివరలో బాగా ఊపందుకున్న ఐటీ విప్లవంతో విదేశీ కంప్యూటర్ సైన్స్ నిపుణులకు అమెరికాలో డిమాండ్ పెరిగింది. దీంతో భారతీయులు పెద్ద సంఖ్యలో అగ్రరాజ్యం పోయి అక్కడ శాశ్వత నివాసం ఉండటానికి హెచ్-1బీ వీసాలు, గ్రీన్‌కార్డ్ చివరికి పౌరసత్వం ఉపయోగపడుతున్నాయి. విదేశీ నిపుణులకు జారీ చేసే హెచ్-1బీ వీసాల్లో నాలుగింట మూడొంతులు భారతీయ ప్రొఫెషనల్స్‌కే దక్కడం ఆనవాయితీగా మారింది. అలాగే అమెరికాలోని వందల విశ్వవిద్యాలయాల్లో చదువుకొనే అంతర్జాతీయ విద్యార్థుల్లో సైతం సింహభాగం భారతీయులే కావడంతో అట్లాంటిక్ మహా సముద్రం ఆవల ఉన్న ఈ విశాల దేశం భారతీయులకు ముఖ్యంగా తెలుగువారికి రెండో గమ్యస్థానంగా అవతరించింది. ఎక్కువ మంది హెచ్-1బీ వీసా కింద వెళ్లిన భారతీయులు, ఇతర దేశాల ఉద్యోగుల దంపతులకు గ్రీన్‌కార్డ్ పౌరసత్వం రావడానికి ముందు అమెరికాలో పుట్టిన పిల్లలకు ఆటోమేటిక్‌గా పుట్టుకతో (జన్మతః) వచ్చేది. ఇప్పుడు ఈ వెసులుబాటును ట్రంప్ రద్దు చేయడం అమానవీయ చర్యగా పరిగణిస్తున్నారు. అమెరికా సంపద సృష్టిలో జనాభాలో ఒకటిన్నర శాతం భారతీయుల కృషి ఉన్నది. 1960ల్లో అమెరికా వీసా విధానాలు సరళతరం కావడం నుంచీ ఇప్పటివరకూ ఇండియా నుంచి అమెరికాకు విద్యార్థులు, ఉద్యోగులు సహా అన్నిరకాల జనం వలసలు పెరగడంతో దాదాపు 35 కోట్లున్న అమెరికా జనాభాలో వారి శాతం 1.47 శాతానికి (దాదాపు 50 లక్షల మంది) పెరిగింది. అమెరికాలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటైన జార్జియా నగరం అట్లాంటాలోని ప్రతి ఐదుగురు డాక్టర్లలో ఒకరు భారతీయుడు ఉన్నాడంటే భారతీయుల వలసలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.

# డయాబెటిస్ ఉందా అయితే ఈ పండ్లను తినండి షుగర్ దెబ్బకు దిగి వస్తుంది




ప్రస్తుత తరుణంలో చాలా మంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ చాలా మందికి వస్తోంది. అస్తవ్యస్తమైన జీవన విధానం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. నిత్యం ఉరుకుల పరుగుల బిజీ జీవితం కారణంగా ఆందోళన బారిన పడుతున్నారు. దీంతోపాటు ఒత్తిడి కూడా తీవ్రంగా ఉంటోంది. ఇవి డయాబెటిస్ వచ్చేందుకు కారణాలు అవుతాయి. అలాగే ఆహారపు అలవాట్లు కూడా డయాబెటిస్ వచ్చేందుకు మరొక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అయితే షుగర్ వచ్చినవారు డాక్టర్ సలహా మేరకు మందులను వాడడంతోపాటు ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇక ఆ పండ్లు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**బెర్రీలు..**

బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్లాక్ బెర్రీలు తదితర బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ కూడా తక్కువగానే ఉంటుంది. అంటే ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవన్నమాట. కనుక ఈ బెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపులోకి తేవచ్చు. అలాగే రోజుకు ఒక యాపిల్ పండును తినడం వల్ల కూడా షుగర్ తగ్గుతుంది. యాపిల్ పండ్లలో సాల్యుబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక షుగర్‌ను తగ్గించేందుకు యాపిల్ పండ్లను కూడా తినవచ్చు.

**చెర్రీ పండ్లు..**

పియర్స్ అనే పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణం అయ్యేందుకు సమయం పడుతుంది. కనుక ఈ పండ్లను తింటున్నా కూడా షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. అలాగే నారింజ, గ్రేప్ ఫ్రూట్, నిమ్మ వంటి పండ్లను కూడా తింటుండాలి. ఈ పండ్లలో విటమిన్ సి, సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే షుగర్ లెవల్స్ అదుపులో ఉంటాయి. అలాగే చెర్రీ పండ్లను కూడా తినవచ్చు. ఇవి తియ్యగా ఉంటాయి కానీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ తక్కువగానే ఉంటుంది. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మరింత సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గుతాయి.

**కివి పండ్లు..**

పీచ్ అనే పండ్లలో ఫైబర్, విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు ఎంతగానో దోహదం చేస్తాయి. కాబట్టి ఈ పండ్లను తింటున్నా కూడా డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. అదేవిధంగా ప్లమ్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. అలాగే షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు కివి పండ్లను కూడా తినవచ్చు. ఈ పండ్లలో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇవి తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. కనుక షుగర్ పేషెంట్లకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ద్రాక్షలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా షుగర్‌ను తగ్గించుకోవచ్చు. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. ఇవి షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. ఇలా పలు రకాల పండ్లను తరచూ తింటుంటే డయాబెటిస్ అదుపులో ఉంటుంది.

## చుట్టుబంధ సీతారామాలయానికి మైక్ సెట్ వితరణ




**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 13,ప్రభ మనం:** కినపర్తి పంచాయతీ చుట్టుబంధ గ్రామంలో సీతారామాలయానికి బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జూర్రా గౌరీ పార్వతి మైక్ సెట్ బహుకరించారు. ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ ఆధ్వర్యంలో దాతలు ఎం విజయరత్నం భాస్కరరావు, ఎం జయప్రకాష్ లు సమకూర్చిన మైక్ సెట్ ను బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి అరిమెల రాజు తదితరులతో కలిసి ఆమె గ్రామస్తులకు అందజేశారు. అలాగే వినాయక చవితి పర్వదినాన్ని ప్రతి ఇంటా జరుపుకోవాలని గ్రామస్తులకు వినాయక మట్టి ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇందుకు వినాయక మట్టి ప్రతిమలను పూజించాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. వినాయక పండుగ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత, మాజీ చింతపల్లి ఏఎంసీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, యువ మోర్చా మండల అధ్యక్షుడు మణికంఠ గ్రామస్తులు మహిళలు తదితర పలువురు పాల్గొన్నారు.

## 500 మందికి మట్టి వినాయక ప్రతిమల పంపిణీ-కర్రి అప్పలస్వామి

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి-కర్రి అప్పలస్వామి



**సింహాచలం, సెప్టెంబర్ 13,ప్రభ మనం:** శ్రీ వినాయక చవితి సందర్భంగా 98వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సింహాచలం మార్కెట్ కూడలి వద్ద 500 మందికి మట్టి వినాయక ప్రతిమలు,తులసి మొక్కలు,వివిధ రకాల పత్రులు,వినాయక వ్రత కల్ప పుస్తకాలను పంపిణీ చేశారు. అడవివరం కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షులు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రి అప్పలస్వామి (స్వామి) ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కర్రి అప్పలస్వామి మాట్లాడుతూ 98వ వార్డు ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.రసాయనాలతో తయారు చేసిన,ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో 98వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలుసు ఈశ్వరరావు, కర్రి సత్తిబాబు, లంక సత్తిబాబు, పాలూరి సూరిబాబు, మజ్జి ధర్మరాజు, నరవాల అప్పారావు, బొట్ట శ్రీనివాసరావు, కొలుసు శ్రీనివాసరావు, తెడ్డలపు మహేష్, మునస నూకరాజు, పట్నాల అచ్చన తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విజయకుమారి,పవన్ కళ్యాణ్ వివాహ రిసెప్షన్



**మధిర సెప్టెంబర్ 13,ప్రభ మనం:** మధిర మండలంలోని దెందుకూరు శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో ఆదివారం తాళ్ళూరి విజయకుమారి,బొగ్గవరపు పవన్ కళ్యాణ్‌ల వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.ఇల్లందులపాడు గ్రామానికి చెందిన తాళ్ళూరి రాధాకుమార్ - సీత దంపతుల కుమార్తె విజయకుమారికి,వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన బొగ్గవరపు చిన్ననాగేశ్వరరావు - అనిత దంపతుల కుమారుడు పవన్ కళ్యాణ్ తో, గత నెల ఆగస్టు 30న ఘనంగా వివాహం జరిగింది.వివాహానంతరం నూతన వధూవరులను ఆశీర్వదించేందుకు మధిరలో ఈ రిసెప్షన్ వేడుకను ఏర్పాటు చేశారు.ఈ వేడుకకు తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్నాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు,నాయకులు ఎస్.నాగేశ్వరరావు, కరివేదసుధాకర్ సామినేని రమేష్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన నిందితులను అరెస్టు చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వినయ్ మాదిగ




**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల సెప్టెంబర్ 13,ప్రభ మనం:** దోర్నాల మండలం చిన్నగుడిపాడుకు చెందిన మాకం రాజశేఖర్‌పై దాడి ఘటనను ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వినయ్ తీవ్రంగా ఖండించారు. కులం పేరుతో దూషిస్తూ రాజశేఖర్, ఆయన భార్యపై దాడి చేసి, కుటుంబాన్ని చంపుతామని బెదిరించడం దారుణమన్నారు. ఈ ఘటనపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు వై చెంచయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా సింగ భూషి నాయకులు ఎస్సీ నాయకులు సింగా ప్రసాద్ ఎస్సీ నాయకులు వై పెద్ద లక్ష్మయ్య చిన్న గుడిపాడు గ్రామ స్త్రీలు పురుషులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది నిందితులను అరెస్టు చేయని యెడల ఉద్యమ కార్యాచరణ మొదలుపెడతామని హెచ్చరించారు.

## మట్టి గణపతులను పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుకుందాం

### చిన్నారులకు మట్టి గణపతుల పంపిణీ







**రౌతులపూడి సెప్టెంబర్ 13,ప్రభ మనం:** రౌతులపూడి మండలంలో పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా మట్టి గణపతులను పూజించి ప్రకృతిని కాపాడాలని ఓం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా "పర్యావరణానికి హాని కలగకుండా మట్టి గణేష్‌ని పూజిద్దాం.. ప్రకృతిని కాపాడుకుందాం" అనే నినాదంతో ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. మట్టి గణపతి విగ్రహాలను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని నిర్వాహకులు తెలిపారు. చిన్నారులు సైతం పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచుకుని మట్టి గణపతులను పూజించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఓం ఫౌండేషన్ సుర్ల శ్రీనివాసు తెలిపారు.

# చింతకాని మండలం

# మాత్కేపల్లి లో ప్రభుత్వ భూమికి రెక్కలు!

### 333 సర్వే నంబర్ లోని 10 కుంటల ప్రభుత్వ స్థలం ఆక్రమణ.. కుంట రూ. 20 వేలకు విక్రయించేందుకు రాజకీయ నాయకుల యత్నం!....

### సొసైటీ గోదాం నిర్మాణానికి తీర్మానం చేసినా అడ్డుపడుతున్న అక్రమార్కులు...

### పట్టించుకోని రెవెన్యూ, పంచాయతీ అధికారులు!....




**బోనకల్ సెప్టెంబర్ 13,ప్రభ మనం:** ఖమ్మం జిల్లా చింతకాని మండలం మాత్కేపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోతోంది. గ్రామంలోని 333 సర్వే నంబర్ పరిధిలో ఉన్న సుమారు 10 కుంటల విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను పడింది. స్థానిక గ్రామ పంచాయతీ సెక్రటరీ, రెవెన్యూ అధికారుల కంటికి కనపడకుండా కొంతకాలంగా ఈ భూమిని అక్రమంగా అనుభవిస్తూ, ఏకంగా దానిని ఇతర వ్యక్తులకు విక్రయించేందుకు బేరసారాలు సాగిస్తున్నట్లు గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన నాయకులే భక్షకులుగా మారి, అక్రమ సంపాదనకు తెరలేపారు. ఈ 10 కుంటల భూమిని ఒక్కో కుంటకు రూ. 20,000 చొప్పున నిర్ణయించి, వేరే వ్యక్తులకు కట్టబెట్టేందుకు యత్నాలు ముమ్మరం చేశారు. ఈ విషయమై అధికారులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకపోవడం, పంచాయతీ యంత్రాంగం నిద్రమత్తులో ఉండటం పట్ల స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.సొసైటీ గోదాం నిర్మాణానికి అడ్డంకులు.గ్రామ రైతాంగ సంక్షేమం కోసం, పంట ధాన్యం మరియు ఎరువుల నిల్వ నిమిత్తం ఈ 333 సర్వే నంబర్‌లోని 10 కుంటల ప్రభుత్వ స్థలంలో "సొసైటీ గోదాం" నిర్మించాలని గ్రామ పెద్దలు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కలిసి యోచించారు. ఈ మేరకు గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం కూడా చేసుకున్నారు. అయితే, ఈ స్థలాన్ని సొసైటీ గోదాం నిర్మాణానికి కేటాయిస్తే తమ స్వార్థానికి అడ్డు వస్తుందని భావించిన కొంతమంది స్వార్థపూరిత రాజకీయ నాయకులు, నిర్మాణ పనులను తీవ్రంగా అడ్డుకుంటున్నారు.సొసైటీ గోదాం కడితే గ్రామానికి, రైతులకు మేలు జరుగుతుందని తెలిసినప్పటికీ, కేవలం తమ వ్యక్తిగత లాభం కోసం రూ. లక్షల విలువైన ప్రభుత్వ భూమిని అమ్ముకోవడానికి ప్రయత్నించడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే ఉన్నతాధికారులు, రెవెన్యూ యంత్రాంగం స్పందించి మాత్కేపల్లిలోని 333 సర్వే నంబర్ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆక్రమణదారుల నుంచి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నాయకులపై కఠిన చర్యలు తీసుకుని, గ్రామ పెద్దల తీర్మానం మేరకు వెంటనే ఆ స్థలంలో సొసైటీ గోదాం నిర్మాణాన్ని చేపట్టాలని మాత్కేపల్లి గ్రామ ప్రజాసంఘాలు, రైతులు కోరుతున్నారు.

# యర్రగొండపాలెం నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు





**మార్కాపురం జిల్లా పెద్దదోర్నాల సెప్టెంబర్ 13,ప్రభ మనం:** యర్రగొండపాలెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఘనంగా నిర్వహించబడ్డాయి. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో, లింగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులు ప్రారంభించడంతో పాటు మరికొన్ని పనులకు శంకుస్థాపనలు జరిగాయి.

పెద్దారవీడు మండలం

బి.చెర్లొపల్లి -- అప్రోచ్ జజ రోడ్డు -- ?50 లక్షలు

బి.చెర్లొపల్లి--చట్లమిట్ట దీ రోడ్డు -- ?3.70 కోట్లు

రేగుమానుపల్లి--పోతంపల్లి దీ రోడ్డు -- ?2.59 కోట్లు

త్రిపురాంతకం మండలం

నడిగడ్డ దీ రోడ్డు ప్రారంభోత్సవం -- ?1.28 కోట్లు

నడిగడ్డ మీదుగా గురిజేపల్లి వరకు దీ రోడ్డుకు శంకుస్థాపన -- ?4.35 కోట్లు

మిరియంపల్లి గుండ్లకమ్మ వాగుపై బ్రిడ్జి, దీ రోడ్డు ప్రారంభోత్సవం -- ?2.70 కోట్లుతో

ఈ కార్యక్రమంలో లిదర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి డాక్టర్ శ్రీమతి గొట్టిపాటి లక్ష్మి పాల్గొన్నారు.

నూతనంగా నిర్మించిన కేజీబీవీ పాఠశాల ప్రారంభోత్సవం -- ?2.06 కోట్లు

గణపవరం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహాన్ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరియు యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు విగ్రహావిష్కరణ చేయటం జరిగినది.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వినాయక చవితి మహోత్సవాలకు శ్రీమతి బుట్టా రేణుక దంపతులకు సాదర ఆహ్వానం



ఎమ్మిగనూరు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త కార్యాలయంలో బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి మండలి సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు. గణపతి భక్తి, ఆధ్యాత్మికత, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిర్వహించే ఈ మహోత్సవాల్లో పట్టణ ప్రజలు, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని గణనాథుని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని మండలి నిర్వాహకులు కోరారు. శ్రీ గణేశుని అనుగ్రహంతో ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో శాంతి, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు డి. నజీర్ అహ్మద్ గారు, సాంస్కృతిక విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాశి రెడ్డి గారు, చేనేత విభాగ జిల్లా అధ్యక్షులు యంకె. ప్రసాద్ గారు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వాల్మీకి దొరబాబు నాయుడు గారు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కొరిశెట్టి మధుబాబు గారు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ గారు, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి తిమ్మాపురం బోయ బజారి గారు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు, సెప్టెంబర్ 13,ప్రభ మనం:** విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుని దివ్య కృపాకటాక్షాలతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు, సర్వమంగళాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రసిద్ధ తేరు బజార్‌లో శ్రీ వినాయక యువక మండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక చవితి మహోత్సవాలకు శ్రీమతి బుట్టా రేణుక దంపతులను మండలి నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథుని ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొని శ్రీ గణనాథుని దర్శనం చేసుకుని, స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరుతూ బుట్టా రేణుక దంపతులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా

# పర్యావరణ హిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ...!




**ప్రతినిధి కురుపాటి గణేష్ చౌటుప్పల్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 13,ప్రభ మనం:** మట్టి గణపతిని పూజించడం ద్వారా మన ఆరాధ్య దైవమైన వినాయకుడి పట్ల ఉన్న భక్తిప్రపత్తులను చాటుకోవడమే కాకుండా, మన పర్యావరణాన్ని, జల వనరులను కాపాడుకునే గొప్ప అవకాశం లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ అన్నారు..వినాయక చవితి పండగను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు..ఈ సందర్భంగా కురుపాటి గణేష్ మాట్లాడుతూ...రసాయనిక రంగులతో తయారు చేసిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీరు, వాతావరణం కలుషితమై మానవాళికి, జీవరాశులకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు..ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణ హితమైన మట్టి వినాయకులను మాత్రమే ప్రతిష్టించి, పూజించి రాబోయే తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు..ఈ విశేష కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య, నాయకులు హరి ప్రసాద్, కిరణ్, వంశీలతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు...

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com